నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 7 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 7, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12



రుద్రూర్ మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సభాపతి శ్రీనివాసరెడ్డి

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- సభాపతి పోచారం
- స్పీకర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాల వెల్లువ

-వివరాలు IV లో..





ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కులస్తులు,
మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, పక్కన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్

# బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

**బీఆర్ఎస్ హయాంలోనే** అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందని, కుల వృత్తులకు పూర్వవైభవం లభించిందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం వేర్వేరుగానిర్వహించిన ముదిరాజ్, యువత ఆత్మీయ సమ్మేళనాల్లో వారు మాట్లాడారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కావాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని, కామారెడ్డి దశ మారిపోతుందన్నారు.

– కామారెడ్డి, నవంబర్ 6

వివరాలు 5 లో

- బీసీలకు సముచిత స్థానం కల్పించిన కేసీఆర్
- మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..
- కామారెడ్డిలో ముదిరాజ్, యువత ఆత్మీయ సమ్మేళనాల్లో వక్తలు



బోధన్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పక్కన ఎమ్మెల్యే షకీల్

# బీఆర్ఎస్‌ది బీసీల ప్రభుత్వం

**బీఆర్ఎస్ అంటేనే** బీసీల ప్రభుత్వమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్, బీజేపీలకు బీసీలపై ఎనలేని ప్రేమ పుట్టుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ రవిచంద్ర, కాసాని జ్ఞానేశ్వర్, జీవన్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం బోధన్‌లో నిర్వహించిన కులసంఘాల గర్జనలో పాల్గొని మాట్లాడారు.

-వివరాలు III లో..

# సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదు



ఎన్నికల ప్రచారంలో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

- తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- జుక్కల్ ఎమ్మెల్యే షిండే
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు

-వివరాలు 2 లో..



సభకు హాజరైన ప్రజలు